క్లుప్తంగా

కొబ్బరి చెక్కల టెండర్ రూ.17.20 లక్షలకు ఖరారు



టెండర్ ఖరారు ప్రకటన చేస్తున్న ఈఓ

అరసవల్లి: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయంలో గురువారం నిర్వహించిన టెండర్ల ప్రక్రియ ప్రశాంతంగా జరిగింది. ఆలయ ఈఓ వి.హరిసూర్య ప్రకాష్ ఆధ్వర్యంలో శ్రీకూర్మం ఈఓ గురునాథరావు, ఆలయ సూపరింటెండెంట్ కృష్ణమాచార్యుల సమక్షంలో ముందుగా కొబ్బరి చెక్కలపై హక్కు కోసం నిర్వహించిన టెండర్‌లో 12 మంది పాల్గొనగా.. కాకినాడ జిల్లా తిమ్మాపురానికి చెందిన పి.మల్లేశ్వరరావు రూ.17.20 లక్షల హెచ్చుపాటదారునిగా నిలవడంతో అధికారులు ఆయన పేరిట టెండర్‌ను ఖరారు చేశారు. తలనీలాల హక్కుల టెండర్‌లో గత ఏడాది పాట కంటే రూ.91 లక్షల కంటే తక్కువగా పాట నమోదు కావడంతో పాటను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు ఇప్పిలి శంకరశర్మ, సూపరింటెండెంట్ కృష్ణమాచార్యులు తదితరులు పాల్గొన్నారు. శుక్రవారం కండువాలు, వస్త్రాలు, ఫొటోల సరఫరా టెండర్లు ఆలయ మండపాల్లో నిర్వహించనున్నారు.

తెలుగు మహాసభల పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న కుమారరాజు తదితరులు

శ్రీకాకుళం కల్చరల్: రాజమండ్రిలో జనవరి 5, 6, 7 తేదీల్లో జరిగే అంతర్జాతీయ తెలుగు మహాసభలకు సంబంధించి జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గురువారం వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. ఆంధ్ర సారస్వత పరిషత్, చైతన్య విద్యాసంస్థల సంయుక్త ఆధ్వర్యంలో రాజరాజ నరేంద్రుల పట్టాభిషేక సహస్రాబ్ది నీరాజనంగా సభలు నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బుర్రి కుమారరాజు, కవితా నిలయం అధ్యక్షుడు మహ్మద్ రఫీ(ఈవేమన), చిన్నయసూరి సాహితీ పీఠం ప్రతినిధి టి.లక్ష్మణ్ ఉమాకవి తెలిపారు.

ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ



ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

లావేరు: ప్రజారోగ్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ తెలిపారు. లావేరులో ఆరోగ్యశ్రీ కార్డులను గురువారం పంపిణీ చేశారు. లావేరు -1 సచివాలయానికి 940 వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కార్డులు రావడం జరిగిందన్నారు. మండల ప్రత్యేక ఆహ్వానితుడు రొక్కం బాలకృష్ణ, జెడ్పీటీసీ సభ్యుడు సీతంనాయుడు, రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి లంకలపల్లి గోపి, ఎంపీడీఓ సురేష్, ఎంఈఓ ఈశ్వరరరావు, సర్పంచ్ ఉర్లాపు లక్ష్మి పాల్గొన్నారు.

గురుకుల విద్యార్థి ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

శ్రీకాకుళం రూరల్: జిల్లా జాతీయ వినియోగదారుల వారోత్సవాల్లో పెదపాడు అంబేడ్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. గురువారం నిర్వహించిన వారోత్సవాల్లో వ్యాసరచన, క్విజ్, వక్తృత్వ పోటీల్లో ఎనిమిది, తొమ్మిదో తరగతి విద్యార్థులు బహుమతులు గెలుచుకున్నారు. వీరిని ప్రిన్సిపాల్, సిబ్బంది అభినందించారు.

ముమ్మరంగా ధాన్యం కొనుగోలు



ధాన్యం కొనుగోలు చేస్తున్న దృశ్యం

శ్రీకాకుళం రూరల్: మండల పరిధిలో ధాన్యం కొనుగోలు ముమ్మరంగా సాగుతోందని వ్యవసాయాధికారి ఉషాకుమారి గురువారం తెలిపారు. రైతుభరోసా కేంద్రంలో కొనుగోలు ప్రక్రియ జరుగుతోందని చెప్పారు. కరజాడ, అలికాం గ్రామాల్లో పెద్ద ఎత్తున ధాన్యం కొనుగోలు చేశామన్నారు.

చోరీలపై అప్రమత్తం

ఎచ్చెర్ల క్యాంపస్: దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎచ్చెర్ల ఎస్సై వి.సత్యనారాయణ సూచించారు. స్టేషన్ వద్ద గురువారం మాట్లాడారు. ఇళ్లకు తాళం వేసి బయటకు వెళ్లేవారు తప్పనిసరిగా స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. బంగారు, వెండి వస్తువులు, నగదు వంటివి బ్యాంక్ లాకర్లలో భద్రపర్చుకోవాలన్నారు. పక్క ఇంటివారికి సమాచారం ఇవ్వాలన్నారు. 100, 112, పోలీస్ స్టేషన్ ఫోన్ 6309990853 నంబర్‌కు ఫోన్ చేయాలన్నారు.

ప్రజా నాయకుడు సీఎం జగన్

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ):

మనసున్న నాయకుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సీఎంగా కలకాలం వర్ధిల్లాలని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ ఆకాంక్షించారు. శ్రీకాకుళం నగరంలో రామలక్ష్మణ కూడలిలోని దుర్గమ్మవారి ఆలయంలో కళింగవైశ్య కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు తెన్నేటి సునీల్‌శర్మ వారాహిదేవి, హోమం, పూర్ణాహుతితో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గురువారం చంద్రమహల్ ఎదురుగా ఉన్న వైఎస్సార్‌సీపీ జిల్లా పార్టీ కార్యాలయంలో సీఎం వైఎస్ జగన్ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేశారు. పేదల పెన్నిధిగా, రాష్ట్రాభివృద్ధికి అంకితమైన నేతగా ఎదిగిన సీఎం జగన్ సంపూర్ణ ఆయురారోగ్య ఐశ్వర్యాలతో చిరకాలం వర్ధిల్లాలన్నారు. ఈ రాష్ట్రానికి జగనే మళ్లీ సీఎం కావాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో యువనేత ధర్మాన రామ్‌మనోహర్ నాయుడు, కళింగ కోమటి కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు రౌతు శంకరరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ ఎం.వి పద్మావతి, శిమ్మ రాజశేఖర్, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు చౌదరి సతీష్, పాలకొండ అప్పారావు, ఎన్ని ధనుంజయ, చల్లా అలివేలు మంగ, గొండు కృష్ణమూర్తి, డాక్టర్ శ్రీనివాస్ పట్నాయక్, ఎం.ఎ బేగ్, మహమ్మద్ రఫీ, సిరాజుద్దీన్, అంధవరపు సంతోష్, నల్లబారిక శ్రీను, పొన్నాడ రుషి, మహమ్మద్ సిరాజుద్దీన్, గంగు శారద, సుగుణారెడ్డి, టి.కామేశ్వరి, గాయత్రి, గుంట జ్యోతి, ఏం.ఏ బేగ్, అంధవరపు రమేష్, కోనాడ నర్సింగరావు, ఎండ రమేష్, తదితరులు పాల్గొన్నారు. నగరంలోని టౌన్‌హాల్ పార్టీ కార్యాలయంలో క్లస్టర్ ఇన్‌చార్జ్ చౌదరి సతీష్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.



టౌన్‌హాలులో పార్టీ కార్యాలయంలో క్లస్టర్ ఇన్‌చార్జ్ చౌదరి సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో పాల్గొన్న నాయకులు ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు, ఎం.వి.పద్మావతి తదితరులు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. ఇటువంటి నాయకుడి పుట్టిన రోజును రాష్ట్ర ప్రజలంతా పండుగలా జరుపుకుంటారన్నారు. శ్రీకాకుళం నగరంలో బాపూజీ కళామందిర్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్, కళింగవైశ్య కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు, డీసీఎంఎస్ చైర్మన్ గొండు కృష్ణమూర్తి, కోణార్క్ శ్రీను, అంబటి శ్రీనివాస్, మండవల్లి రవి, డాక్టర్ ధానేటి శ్రీధర్, ఎన్ని ధనుంజయరావు, శిమ్మ రాజశేఖర్, గురుగుబెల్లి లోకనాధం, డాక్టర్ శ్రీనివాస పట్నాయక్, చల్ల శ్రీను, చిట్టి జనార్ధనరావు, పీస గోపి పాల్గొన్నారు.

రణస్థలం: ప్రతిపక్ష పార్టీ నేతలు గతంలో తాము గోరంత చేస్తే కొండంత పబ్లిసిటీ చేసుకున్నారని, అదే జగనన్న చేసిన మేలును జనమే చెప్పుకుంటున్నారని, అదే సీఎం జగన్ గొప్పతనమని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని రామతీర్థాలు కూడలిలో సీఎం జగన్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం రక్తదానం శిబిరాన్ని ప్రారంభించారు. కార్యకర్తలు, అభిమానులు భారీగా రక్తదానం చేశారు.



అంధవరపు సూరిబాబు ఆధ్వర్యంలో వారాహి అమ్మవారి ఆలయంలో హోమం



బాపూజీకళామందిర్‌లో రఘుపాత్రుని శ్రీకాంత్ నృత్య దర్శకత్వంలో సీఎం జగన్‌పై నృత్యరూపాలు



పేద కళాకారులకు దుప్పట్లు పంపిణీ అందిస్తున్న కృష్ణదాస్, కోణార్క్ శ్రీను



శ్రీకాకుళం పాతబస్టాండ్: బార్ అసోసియేషన్ కార్యాలయం వద్ద కేక్ కట్ చేస్తున్న న్యాయవాదులు



రణస్థలం: జేఆర్‌పురం జంక్షన్‌లోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్



రణస్థలం: జేఆర్‌పురం జంక్షన్ వద్ద అన్నదానంలో పాల్గొన్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్



రణస్థలం: జేఆర్‌పురం జంక్షన్‌లో కేక్ కట్ చేస్తున్న ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్



ఎచ్చెర్ల క్యాంపస్: కేశవరావుపేటలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు



ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పండ్లు పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



ఎచ్చెర్ల క్యాంపస్: అల్లినగరంలో సీఎం జగన్ పుట్టినరోజు వేడుకలు నిర్వహిస్తున్న నాయకులు, అభిమానులు



ఎచ్చెర్ల: ఎస్‌ఎంపురంలో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ మొదలవలస చిరంజీవి



లావేరు: వెంకటాపురంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



ఎచ్చెర్ల క్యాంపస్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వర్సిటీలో మొక్కలు నాటుతున్న వీసీ వెంకటరావు, విద్యార్థులు



జి.సిగడాం: బాతువలో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



ఎచ్చెర్ల: మండల కేంద్రంలో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

సీఎం జగన్‌తోనే అభివృద్ధి



ఎచ్చెర్ల క్యాంపస్: అభివృద్ధి, సంక్షేమ పథకాల ప్రచార బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్



రణస్థలం: సంక్షేమ పథకాల జాబితాను ప్రదర్శిస్తున్న సాయికుమార్

ఎచ్చెర్ల క్యాంపస్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. ఎస్‌ఎం పురం గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేసి, అనంతరం ప్రభుత్వ పథకాలు ప్రదర్శన బోర్డును ఆవిష్కరించారు. సహపంక్తి భోజనాలు, పల్లె నిద్ర కార్యక్రమాలు నిర్వహించారు. సీఎం జగన్ పుట్టినరోజు వేడుకులు నిర్వహించారు. ఎంపీపీ మొదలవలస చిరంజీవి, కార్పొరేషన్ డైరెక్టర్లు కేవీవీ సత్యనారాయణ, గంగాధర సింహాచలం, ఈఓపీఆర్డీ కణితి ఈశ్వరి, నాయకులు మాడుగుల మురళీధర్‌బాబా, సర్పంచ్ కొన సూర్యారావు, కూన అప్పలనాయుడు, ఎంపీటీసీలు కింతలి ఈశ్వరరావు, కూన ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

యర్రవరంలో..

రణస్థలం: మండలంలోని యర్రవరం పంచాయతీలో ఏపీ వై నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి పిన్నింటి సాయికుమార్ గురువారం ప్రారంభించారు. సంక్షేమ పథకాల వివరాలను ప్రదర్శించారు. వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. సీఎం జగన్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు పంచిపెట్టారు. జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, ఎంపీడీఓ రమణమూర్తి, పార్టీ మండ అధ్యక్షుడు మహంతి పెదరామినాయుడు జేసీఎస్ ఇన్‌చార్జి చిల్ల వెంకటరెడ్డి, కార్పొరేషన్ డైరెక్టర్ వర్షిణి రెడ్డి, మైలపల్లి కామరాజు, సర్పంచ్ బోనెల అప్పయమ్మ తదితరులు పాల్గొన్నారు.




గార: దువ్వుపేటలో సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న డీసీఎంఎస్ చైర్మన్ గొండు కృష్ణమూర్తి

గార: అర్హులందరికీ సంక్షేమం అందించడమే ప్రభుత్వ ఉద్దేశమని డీసీఎంఎస్ చైర్మన్ గొండు కృష్ణమూర్తి అన్నారు. గురువారం శ్రీకూర్మం-3 (దువ్వుపేట) సచివాలయ పరిధిలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో సంక్షేమ బోర్డును ఆవిష్కరించారు. అనంతరం వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ బరాటం నాగేశ్వరరావు, సర్పంచ్ జి.అనిత, వైస్ ఎంపీపీ అంధవరపు బాలకృష్ణమూర్తి, ఎంపీడీవో సంజీవి రమణయ్య, మండల పార్టీ కన్వీనర్ పీస గోపి, వైస్ ఎంపీపీ అరవల రామకృష్ణ, కొయ్యాన నాగభూషణం, యాళ్ల నారాయణమూర్తి, పాదిలాపు రామజోగి, ఊట అప్పలనాయుడు, రాజు, సెక్రటరీ చెట్టు శంకరరావు పాల్గొన్నారు.

క్రీడారంగానికి పెద్దపీట

శ్రీకాకుళం న్యూకాలనీ: రాష్ట్రంలో క్రీడలకు పెద్దపీట వేస్తు ప్రతిభ కలిగిన క్రీడాకారులకు చేయూతను అందిస్తున్న నేతగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిరస్థాయిగా నిలుస్తారని వైఎస్సార్ సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు మెంటాడ స్వరూప్ అన్నారు. సుమారు 100 మంది వరకు క్రీడాకారులకు స్పోర్ట్స్ షూ, స్పోర్ట్స్ కిట్‌లను స్వరూప్ సమకూర్చారు. వీటిని శ్రీకాకుళంలోని హోటల్ సన్‌రైజ్ హోటల్ వేదికగా జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడుతో కలిసి స్వరూప్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడా రంగంలో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని, పేదరికం ప్రతిభకు అడ్డంకి కాకూడాదని భావించి సీఎం జగన్ పుట్టిన రోజు కానుకగా సామాజిక బాధ్యతగా కిట్లు అందిస్తున్నానని చెప్పారు. నాలుగున్నరేళ్ల కాలంలో సంక్షేమం, అభివృద్ధి, యువతకు విద్యా, ఉద్యోగ, అవకాశాలు కల్పిస్తున్నా టీడీపీ నాయకులు విమర్శలు చేస్తున్నారని, వారిని నమ్మవద్దని చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ శ్రీకాకుళం నగరపార్టీ అధ్యక్షుడు సాధు వైకుంఠరావు, మండవల్లి రవి, ఊన్న నాగరాజు, అంధవరపు ప్రసాద్, సంతోష్, పొన్నాడ రుషి, గుడ్ల దామోదరరావు, నక్క రామరాజు, న్యూ సెంట్రల్ స్కూల్ డైరెక్టర్ పి.శ్రీకాంత్, బాస్కెట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి, కోచ్ జి.అర్జున్‌రావురెడ్డి, క్రీడాసంఘాల ప్రతినిధులు, యువత, క్రీడాకారులు పాల్గొన్నారు.



షూ, స్పోర్ట్స్ కిట్‌లను అందుకున్న క్రీడాకారులతో మెంటాడ స్వరూప్, పార్టీ నాయకులు

వృద్ధులకు వస్త్రాల పంపిణీ



నూతన వస్త్రాలు పంపిణీ చేస్తున్న దాతలు

శ్రీకాకుళం కల్చరల్: క్రిస్మస్ సందర్భంగా జిల్లా పరిషత్ ఎదురుగా ఉన్న హౌసింగ్ బోర్డు కాలనీలో డి.త్రినాథరావు, నిర్మల దంపతులు గురువారం ఖ్యాతి వృద్ధాశ్రమంలో వృద్ధులకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. నగరంలో 120 మంది పేదలకు దుస్తులు, పాలకొండ వృద్ధాశ్రమానికి రూ.10వేలు, మదర్ థెరిసా చారిటబుల్ ట్రస్టుకు రూ.10వేలు విరాళంగా అందజేశారు.

రోడ్డు ప్రమాదంలో డిగ్రీ విద్యార్థినికి గాయాలు

ఎచ్చెర్ల క్యాంపస్: కేశవరావుపేట పరిధి కింతలి మిల్లు కూడలిలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో డిగ్రీ విద్యార్థిని కె.కీర్తి గాయపడింది. స్థానిక అపార్టమెంట్‌లో నివాసం ఉంటున్న ఈమె శ్రీకాకుళంలో ఓ ప్రైవేట్ కళాశాలలో చదవుతుంది. కళాశాలకు వెళ్లే క్రమంలో 16వ నంబర్ జాతీయ రహదారి దాటుతుండగా చిలకపాలెం వైపు వెళ్తున్న లగేజ్ వ్యాన్ ఢీ కొట్టింది. గాయపడిన విద్యార్థిని 108 వాహనంలో శ్రీకాకుళంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. ఎచ్చెర్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా క్రిస్మస్ కేరల్స్ వేడుక

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని డగ్లస్ హైస్కూల్ ఆవరణలో ఉన్న కీస్టోన్ చర్చి వద్ద పాస్టర్ జోయల్ శ్యామ్ గోడి ఆధ్వర్యంలో గురువారం క్రిస్మస్ కేరల్స్ వేడుక ఘనంగా నిర్వహించారు.గీతాల ఆలాపన, యువకుల నృత్యాల మధ్య చర్చి నుంచి సూర్యామహల్, ఏడు రోడ్ల కూడలి, డేఅండ్‌నైట్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. చిన్నారులు శాంతాక్లాజ్ వేషధారణలతో అలరించారు. కార్యక్రమంలో విశ్వనాథ, లిడియా, విజయ్‌కుమార్, శ్రావణ్ పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలతో జీవితం నాశనం

శ్రీకాకుళం రూరల్: డ్రగ్స్ (మాదకద్రవ్యాలు)కు యువత దూరంగా ఉండాలని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సీఐ నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. గురజాడలోని గాయత్రి జూనియర్ కాలేజీలో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా మాదకద్రవ్యాలకు బానిసైతే వారి వివరాలను 14500 నంబర్‌కు ఫోన్ చేసి తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ మోహనరావు, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

షిర్డీసాయికి విశేష పూజలు

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని బొందిలీపురంలో దర్బార్ షిరిడీసాయి బాబా మందిరంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు సంతోష్ బ్రహ్మ, సురేష్ బ్రహ్మల ఆధ్వర్యంలో హారతులు, అర్చనలు జరిపించారు.

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ



గార: విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేసిన మంత్రి ధర్మాన ప్రసాదరావు



రణస్థలం: ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

గార: ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసుకుంటూ అందరి మన్ననలు అందుకుంటున్న సమర్థ నాయకుడు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. గార మండల పరిషత్ సమావేశం మందిరం వద్ద విద్యార్థులకు ట్యాబులు, ఆరోగ్యశ్రీ స్మార్టు కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో హెచ్చుతగ్గులు లేని సమాజం కోసం సీఎం జగన్ ప్రయత్నం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ గొండు కృష్ణమూర్తి, జెడ్పీటీసీ మార్పు సుజాతధర్మారావు, పార్టీ కన్వీనర్ పీస గోపి, ముంజేటి కృష్ణమూర్తి, శ్రీకాకుళం జెడ్పీటీసీ రుప్ప దివ్య, చిట్టి జనార్ధనరావు, ఏఎంసీ చైర్మన్ మూకాళ్ల తాతబాబు, అరవల రామకృష్ణ, అందవరపు బాలకృష్ణ, కొయ్యాన నాగభూషణం, ఎంపీటీసీ ఆరంగి రమణమూర్తి, సుగ్గు మధురెడ్డి, బి.ఎర్రన్న, టి.అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు

రణస్థలం: సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వ బడుల్లో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చారని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని జే.ఆర్.పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు గురువారం ట్యాబ్‌లు పంపిణీ చేశారు. జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, వైఎస్సార్‌సీపీ నాయకులు మహంతి పెదరామినాయుడు, మైలపల్లి కామరాజు, సర్పంచ్ బవిరి రమణ, మోడల్ స్కూల్ కమిటీ చైర్మన్ టేకి బ్రహ్మాజీ, హెచ్‌ఎం బి.రమణయ్య పాల్గొన్నారు.

జి.సిగడాం: స్థానిక మోడల్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న 98 మంది విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ, సర్పంచ్ ముద్దాడ గౌరీ, ఎంఈఓలు అరసాడ రవి, ముళ్ల శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ అన్నా శామ్యూల్ లంక, మజ్జి ఈశ్వర్‌నాయుడు, వైఎస్సార్ నాయకులు పాల్గొన్నారు.



జి.సిగడాం: విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేస్తున్న నాయకులు, ఉపాధ్యాయులు



ఎచ్చెర్ల: ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ చిరంజీవి

ఎచ్చెర్ల: ఎస్‌ఎంపురం గురుకుల పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎంపీపీ మొదలవలస చిరంజీవి గురువారం ట్యాబ్‌లను పంపిణీ చేశారు. స్థానిక సర్పంచ్ కోన సూర్యారావు, ఎంపీటీసీలు కింతలి ఈశ్వరరావు, గొలివి రామకృష్ణ, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.